పాలకుర్తి వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు




సంపుటి : 01 | సంచిక : 164 | వరంగల్ | ఆదివారం, 15 మార్చి 2026 | పేజీలు : 02

# సాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష





**జనగామ, పాలకుర్తి వాణి:** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలో పంటల పరిస్థితి, సాగునీటి అందుబాటు, విద్యుత్ సరఫరా అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నీటి పారుదల, ఎన్‌పీడీసీఎల్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జిల్లాలో సాగులో ఉన్న పంటల స్థితిగతులను వివరంగా చర్చించారు. సమీక్షా సమావేశంలో డీఏఓ అంబికా సోనీ, నీటిపారుదల ఎస్ఈ సీతారాం, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు

సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, ఇతర సంబంధిత అధికారులతో కలిసి గ్యాస్ సరఫరాపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా స్థాయి గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కమిటీ (డీఎల్ఈఎస్ఎంసీ) సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం (12) గ్యాస్ ఏజెన్సీల పరిధిలో లక్షా అరవై వేల గ్యాస్ కనెక్షన్లు కలవని, డిమాండ్ కు అనుగుణంగా సంబంధిత ఏజెన్సీల వద్ద వినియోగదారులకు సరిపడా గ్యాస్ సిలిండర్లు నిల్వలో సిద్ధంగా ఉన్నాయన్నారు. అనవసరంగా ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ప్రజలెవరూ కూడా ఆందోళన చెందవద్దు అని, డిమాండ్ కు అనుగుణంగా గ్యాస్ లభ్యత ఉందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సభ్యులు నిత్యం గ్యాస్ డీలర్ల వద్ద ఉన్న నిల్వలను గమనిస్తూ ఉండాలని, వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..


9866366702, 9963261745



# ఉపసర్పంచ్ చొరవ పై జేజేలు

- పాలకుర్తిలో మూలకు పడ్డ సెంట్రల్ లైటింగ్ పై దృష్టి
- ఉప సర్పంచ్ అయినా నమ్ముకున్న ఉపాధి వదలని ఖద్దరు నేత

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** యువకులు రాజకీయాల్లోకి వస్తే ఆమార్పులు ఎలా వుంటాయో పాలకుర్తి ప్రజలకు రుచి చూపిస్తున్నారు పాలకుర్తి ఉప సర్పంచ్ గాదేపాక కిరణ్. ఇటీవల ఆయన చూపుతున్న పరిపాలన విధానం, చొరవ పై ప్రజలు జేజేలు కొడుతున్నారు. తాను గతంలో నమ్ముకున్న వృత్తిని (కరెంట్ పని) ప్రస్తుతం పరిపాలనలో కూడా కొనసాగిస్తున్నారు. మూలన పడ్డ వీది దీపాలను గుర్తించి మరమ్మత్తు చర్యలను స్వయంగా చేపడుతున్నారు. బాగు కూడా



చేస్తున్నారు కూడా. మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ అయిన.. ఖద్దర్ చొక్కా వేసుకున్న.. ప్రజా క్షేమమే లక్ష్యమని ముందుకు సాగుతున్నారు కిరణ్. ముక్కు సూటి తనం, పెద్దల పట్ల గౌరవం, నిజాయితీ, పోరాటాల పురిటి గడ్డ పోరాటపటిమ, పౌరుషం అందిపుచ్చుకుని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రియ శిష్యుడుగా ఆయన అడుగు జాడల్లో యువ (కిషోరం) తనదైన ముద్ర వేసుకుంటున్నారు. మరో రాహుల్ చెడ్డా గా అవతరించి, ముందుకు సాగుతున్నరు బహుజన బిడ్డ. పలువురు ఫోటో తీయడానికి వెళితే.. యే మనకెందుకు అంటూ సౌమ్యంగా తిరస్కరించి.. చెరగని చిరునవ్వుతో తిరస్కరీస్తున్నారు ఈ యువకుడు. నిరాడంబర (రాజకీయ నాయకుడు) ప్రజా సేవకుడి గా ముందుకు సాగుతున్నారు. కిరణ్ చేస్తున్న పనిని సామాజిక మాధ్యమాల్లో కొందరు వైరల్ గా పోస్ట్ లు పెడుతున్నారు.



## భట్టి కుమారుడు, కోడలిని ఏపీ సీఎం చంద్రబాబు ఆశీర్వాదం

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు విచ్చేసారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య, కోడలు సాక్షి దంపతులను చంద్రబాబు ఆశీర్వదించారు. భట్టి విక్రమార్క-నందిని దంపతులు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.



## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు

**జనగామ, పాలకుర్తి వాణి:** పదవ తరగతి పరీక్షల నిర్వహణ కు సంబంధించి సెట్ కాన్ఫరెన్స తో నిర్వహించి చీఫ్ సూపరింటెండెంట్ లకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పలు సూచనలను తెలిపారు. సెయింట్ మేరీస్ స్కూల్, ధర్మకంచ లోని ZPHS స్కూల్ లో పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధింపు, బయటి వ్యక్తుల ప్రవేశంపై నిషేధం, సిసిటివి కెమెరాల ద్వారా పర్యవేక్షణ వంటి కఠిన చర్యలను పాటించాలని కలెక్టర్ తెలిపారు.





## కుమారుడి విగ్రహం ఏర్పాటు

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** కన్న ప్రేమ వెలకట్టలేనిది.. బిడ్డ దూరమైన ఆ జ్ఞాపకాలను గుండెల్లో దాచుకుంటాం.. విగ్రహరూపంలో ఆ కుమారుని చూసుకుంటూ తమ బాధను ఓదార్పుగా మార్చుకుంటున్నారు ఆ కన్న తల్లిదండ్రులు. పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన శ్రీరామ్ వెంకన్న వెంకటలక్ష్మి దంపతుల రెండవ కుమారుడు శ్రీరామ్ సోమన్న ఏడాది క్రితం విద్యుత్ ప్రమాదంతో మరణించారు. తమ కళ్ళముందే తిరిగిన కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో ఆ కన్న తల్లిదండ్రులు తల్లడిల్లి పోయారు. అయితే తన కొడుకు జ్ఞాపకాలను తమ కళ్ళముందే కదలాడాలని ఉద్దేశంతో కుమారుడి రూపంతో ఉన్న నిలువెత్తు విగ్రహాన్ని తన వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసుకున్నారు ఆ కన్న తల్లిదండ్రులు. తాజాగా నేడు సంవత్సరీకరణం కార్యక్రమం సందర్భంగా శ్రీరామ్ సోమన్న విగ్రహాన్ని స్థానికులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితుల మధ్య శనివారం స్థానిక పెద్దవంగర గ్రామ సర్పంచ్ ముద్దసానీ పారిజాతా సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.





## గ్యాస్ యూనిట్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

కమలాపూర్, పాలకుర్తి వాణి : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఉన్న ఎల్పిజి గ్యాస్ బాట్లింగ్ ప్లాంట్ యూనిట్ ను జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి శనివారం సాయంత్రం తనిఖీ చేశారు. ఎల్పిజి గ్యాస్ బాట్లింగ్ ప్లాంట్ కు సంబంధించిన రికార్డులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. నిర్వహణకు సంబంధించిన పలు వివరాలను ప్లాంట్ అధికారులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి మాట్లాడుతూ ఎల్పిజి గ్యాస్ కొరత జిల్లాలో లేదని తెలిపారు. గ్యాస్ బుకింగ్ చేసుకున్న గృహ వినియోగదారులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని వినియోగదారులు ప్రజలు నమ్మొద్దని కోరారు. ఈ సందర్భంగా జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, డిటి సదానందం, తదితరులు ఉన్నారు.

**ఎంజేపీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ**

కమలాపూర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్డు ను పరిశీలించి విద్యార్థులకు చేస్తున్న వంటలను గురించి అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంట గ్యాస్ నిల్వల గురించి ఆరా తీశారు. విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను పరిశీలించారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341